ప్రయోగాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

- కలెక్టర్ పమేలా సత్పతి

విద్యార్థి తయారు చేసిన ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, పక్కన డీఈవో

జమ్మికుంట, ఫిబ్రవరి 29: ప్రయోగాలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, సైన్స్ డే నిర్వహణ అభినందనీయమని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. జాతీయ సైన్స్ డేను పురస్కరించుకుని జమ్మికుంట మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో వైజ్ఞానిక దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్‌తో పాటు డీఈవో జనార్దన్‌రావు హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలించారు. ప్రయోగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వందల సంఖ్యలో తయారు చేసిన ప్రయోగాల పనితీరును, ఉపాధ్యాయుల ప్రోత్సాహాన్ని అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సైన్స్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సూచించారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. సైన్స్ విశిష్టతను డీఈవో వివరించారు. అత్యుత్తమ ప్రయోగాలను ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT HUZURABAD
O.S. No. 357 of 2022
Betwenn:-
1. Rudrarapu Yogi Vyshnav
2. Rudrarapu Sahasrini
...Plaintiffs
AND
1. The Tahsildar Saidapur Mandal
2. To whomsoever it may concern.
...Defendants
To,
D2) To whomsoever it may concern
NOTICE
Please take notice that the above named plaintiffs have filed the above said suit for declaration to declare them as legal heirs of late Srinivas before the Hon'ble court and the said suit is posted12-03-2024. If anybody is having objections, they can appear before the Hon'ble court in person or through a counsel on 12-3-2024 to 10:30 AM. In the absence of objections, the case will be decided on merits according to the documents available before the court.
Hence this notice.
// BY ORDER OF THE COURT //
Sd/- KAMANI SAMMAIAH
ADVOCATE, H.NO. 20-201, VIDYANAGAR, HUZURABAD. CELL: 9849477946

బహిరంగ ప్రకటన
ఇదుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు జి. సతీష్ రాజు, తండ్రి: కీ.శే. కిష్టయ్య, వయస్సు: 35 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ఇ.నెం. 9-4-281, శ్రీనగర్ కాలనీ, కరీంనగర్, కరీంనగర్ నగర పాలకసంస్థ పరిధి యందలి సర్వే నెం. 880/ఎ కట్టరాంపూర్ ప్రాంతానికి చెందిన ఇంటి నెం. 8-1-562 కు సంబంధించిన ఆర్.సి.సి. ఇల్లు 3 రూములతో పాటు ఖాళీ స్థలం పూర్తి విస్తీర్ణం 239.00 చదరపు గజములు గల దానిని శ్రీమతి సురేందర్ కౌర్, భర్త: సర్దార్ భగత్‌సింగ్ బేడీ, నివాసం: కట్టరాంపూర్, కరీంనగర్ గారి నుండి (వీరు లోగడ శ్రీ సర్దార్ జీత్ సింగ్, తండ్రి: రాజాసింగ్ గారి నుండి విక్రయ దస్తావేజు నెం. 4415/93, తేది: 16-06-1993 ద్వారా కొనుగోలు చేసినారు) శ్రీమతి సురేందర్ కౌర్ గారు మరణించినందున వారి కుటుంబ సభ్యులు అయిన శ్రీ భగత్‌సింగ్, నీతా కౌర్, గురు అర్జన్స్ కౌర్, సర్దార్ హర్మీత్ సింగ్, సర్దార్ కంచన్‌సింగ్ గార్ల నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొని కొంత మొత్తం రూపాయలు బయానగా చెల్లించియున్నారు.
కావున పైన తెలిపిన భూమి కొనుగోలు విషయములో ఎవరికైనా ఏమైనా అభ్యంతరములు, ఆక్షేపణలు, హక్కులు ఉన్నచో ఈ ప్రకటన తేది నుండి (05) ఐదు రోజులలోగా తగిన సాక్షాధారాలతో ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు. లేని పక్షములో పై విక్రయ విషయములో ఏలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు లేనట్లుగా భావించి నా క్లయింట్లు మిగతా విక్రయ సొమ్మును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోగలరు. గడువు తదుపరి వచ్చే ఆక్షేపణలు చెల్లనేరవు.
ఇట్లు: సం/- రాజు నునావత్, న్యాయవాది
E.No. AP/2048/2010
ఇ.నెం. 8-1-553, కట్టరాంపూర్, కరీంనగర్.
సెల్ నెం. 9573595959

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All
PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
CHANGE OF NAME
★I, RAKAM DAMODER, S/o. Rakam Narsaiah, R/o. 9-7-252, Vittal Nagar, Post Godavarikhani, Ramagundam, Peddapalli-505 214. Changed My Name as "RAKAM DAMODAR".
NT-328051
★I, MARAM THIRUPATHI, S/o. Kistaiah, R/o. 4-99, Julapalli, Peddapalli, TS, have Changed My Name as MARAM THIRUPATHI YADAV, S/o. Kistaiah.
NT-328051

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నగరంలోని బాలికల జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు



హుజూరాబాద్‌టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ఇంటర్ 'ద్వితీయ' పరీక్షలు ప్రారంభం

కమాన్‌చౌరస్తా/మానకొండూర్/మానకొండూర్ రూరల్/హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 29: జిల్లా వ్యాప్తంగా గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. 56 పరీక్షా కేంద్రాల్లో 15,361 మంది విద్యార్థులకు గానూ 15,027 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 334 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని పలు కేంద్రాలను డీఐఈవోతో పాటు డీఈసీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరిశీలించారు. మానకొండూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 121 మంది విద్యార్థులకు గానూ 119 మంది పరీక్షకు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. దేవంపల్లి సోషల్ వెల్ఫేర్ కళాశాలలో 159 మంది విద్యార్థులకు గానూ 148 మంది హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో 805 మంది విద్యార్థులకు గానూ 777 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. 28 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల సంక్షేమమే ధ్యేయం

కార్పొరేషన్, ఫిబ్రవరి 29: నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పాలకవర్గం పని చేస్తున్నదని మేయర్ యాదగిరి సునీల్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో గురువారం పారిశుధ్య కార్మికుడు ఇల్లందుల మల్లయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఇల్లందుల మల్లయ్య ప్రజలకు మెరుగైన సేవలందించారని గుర్తు చేశారు. పారిశుధ్య కార్మికులను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ, వారికి సరైన గౌరవం ఇస్తున్నామన్నారు. పారిశుధ్య కార్మికుల శ్రమ ఫలితంగానే నగరపాలక సంస్థకు రూ. 4 కోట్ల నగదు బహుమతితో పాటు పలు అవార్డులు వచ్చినట్లు గుర్తు చేశారు. కార్పొరేటర్లు సరిల్ల ప్రసాద్, గంట కల్యాణి-శ్రీనివాస్, ఐలేందర్ యాదవ్, ఆర్వో ఆంజనేయులు, ఆర్ఐ కలీల్, సీవన్ సెక్షన్ ఉద్యోగులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మేయర్ సునీల్‌రావు

పౌర హక్కుల దినోత్సవం

చిగురుమామిడి/శంకరపట్నం, ఫిబ్రవరి 29: చిగురుమామిడి మండలం కొండాపూర్, శంకరపట్నం వంకాయగూడెంలో గురువారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపీడీవోలు బాసం మధుసూదన్, శ్రీవాణి, గ్రామ ప్రత్యేకాధికారి, మండల పశు వైద్యాధికారి శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు రాంకీ, దివ్యాంజలి, ఆర్ఐలు శైలజ, లక్ష్మారెడ్డి, ఏఎస్ఐ మల్లారెడ్డి, అంబేద్కర్ సంఘం గ్రామాధ్యక్షుడు కనగండ్ల ఐలయ్య, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దొరైరాజు సేవలు అభినందనీయం

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 29: పట్టణానికి చెందిన కన్నన్ దొరైరాజ్ నీటిపారుదల శాఖలో 39 సంవత్సరాలు లస్కర్‌గా రైతులకు మెరుగైన సేవలందించడం అభినందనీయమని ఎస్సారెస్పీ ఈఈ శశిభూషణ్, డీఈ రాము కొనియాడారు. దొరైరాజ్ పదవీ విరమణ పొందగా, స్థానిక కేసీ క్యాంపులోని ఎస్సారెస్పీ ఈఈ కార్యాలయం వద్ద గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దొరైరాజ్-పద్మావతి దంపతులను ఎస్సారెస్పీ ఉద్యోగులతో పాటు అయ్యప్ప సేవా సమితి సభ్యులు శాలువాలతో సత్కరించారు. అయ్యప్ప సేవా సమితి సభ్యులు గంగాధర్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, నటరాజ్, వేణు, భూషణం, శ్రీనివాస్, సమ్మయ్య, రమేశ్, కుమారస్వామి, సదానందం పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీని అభినందించిన వినోద్‌కుమార్

తిరుపతినాయక్‌కు స్వీటు తినిపిస్తున్న వినోద్‌కుమార్

కొత్తపల్లి, ఫిబ్రవరి 29: మండల వైస్ ఎంపీపీగా ఎన్నికైన భూక్యా తిరుపతినాయక్‌ను మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అభినందించారు. వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ గురువారం వినోద్‌కుమార్‌ను ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, తిరుపతి నాయక్ కొత్తపల్లి వైస్ ఎంపీపీగా ఎన్నిక కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, రవి నాయక్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు నాగరాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా షెటర్లకు ఫుల్ డిమాండ్

కార్పొరేషన్, ఫిబ్రవరి 29: కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ దవాఖాన ప్రహరీ, శాతవాహన యూనివర్సిటీ వద్ద నిర్మించిన షెటర్ల కోసం వీధి వ్యాపారుల నుంచి విశేష స్పందన వస్తున్నది. షెటర్ల కేటాయింపు కోసం రెండు రోజులుగా వీధి వ్యాపారుల నుంచి నగరపాలక సంస్థ దరఖాస్తులను స్వీకరిస్తుంది. దీంతో రెండు రోజులుగా నగరపాలక సంస్థ కార్యాలయం సందడిగా మారింది. 151 షెటర్లకు గానూ మార్చి 3 వరకు దరఖాస్తులు స్వీకరించి, 4న లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు.

మక్తపల్లి వాసికి అవార్డు

తిమ్మాపూర్ రూరల్, ఫిబ్రవరి 29: మక్తపల్లె గ్రామానికి చెందిన చింతం నరేందర్ న్యూఢిల్లీలో భారత్ సన్మాన్ అవార్డును ఢిల్లీ విధాన సభ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ చేతుల మీదుగా ఇటీవల జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. దేశంలో అత్యధిక పరిశోధనలు, మేధోసంపత్తి హక్కులు కలిగిన వ్యక్తిగా ఈ అవార్డును అందజేశారు. నరేందర్‌కు మక్తపల్లి గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

సభ్యుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి

మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 29: సభ్యుల సహకారంతోనే సొసైటీ అభివృద్ధి చెందుతుందని సొసైటీ అధ్యక్షుడు అనభేరి రాధకిషన్ రావు పేర్కొన్నారు. మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లిలోని విశాల సహకార పరపతి సంఘంలో అధ్యక్షుడు అనభేరి రాధకిషన్ రావు ఆధ్వర్యంలో అర్ధ వార్షిక సభ నిర్వహించారు. సీఈవో రామయ్య నివేదికను చదివి వినిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడారు. సంఘం ఉపాధ్యక్షుడు అనంత రెడ్డి, సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం కమిటీల ఎన్నిక

హుజూరాబాద్ టౌన్, ఫిబ్రవరి 29: హుజూరాబాద్ మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీల ఎన్నిక గురువారం పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. మండలాధ్యక్షుడిగా వెలగందుల విరూపాక్షలింగం(విక్కీ), పట్టణాధ్యక్షుడిగా సుద్దాల హరిశంకర్, యువజన సంఘం అధ్యక్షుడిగా కొడిత్యాల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకులు గందె శ్రీనివాస్, భూపతి కుమారస్వామి, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మార్కండేయ ఆలయంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే పూజలు

గన్నేరువరం, ఫిబ్రవరి 29: జంగపల్లిలోని మార్కండేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గురువారం నిర్వహించగా, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరయ్యారు. స్వామి వారిని దర్శించుకొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు స్వామి వారి చిత్రపటాలు అందజేసి, శాలువాలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు గంప వెంకన్న, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎంసీహెచ్‌లో 10 మంది శిశువుల జననం

శిశువులను చూపిస్తున్న మాతా శిశు ఆరోగ్య కేంద్రం వైద్యులు

విద్యానగర్, ఫిబ్రవరి 29: కరీంనగర్‌లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో గురువారం 10 మంది శిశువులు జన్మించినట్లు పిల్లల వైద్యుడు మల్లికార్జున్ తెలిపారు. నాలుగేళ్లకోసారి వచ్చే లీప్ సంవత్సరం (ఫిబ్రవరి 29న)లో జన్మించే శిశువులు నాలుగేళ్లకోసారి పుట్టిన రోజు వేడుకలు జరుపుకొంటారని పేర్కొన్నారు.

కానిస్టేబుల్‌కు అభినందన

కానిస్టేబుల్‌కు నగదు రివార్డు అందజేస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

రాంనగర్, ఫిబ్రవరి 29: వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన కుర్ర సురేశ్ ఇంట్లో గొడవపడి పురుగుల మందు తాగాడు. స్థానికంగా చూసిన వారు డయల్ 100కు సమాచారం ఇవ్వగా బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ జైపాల్, హోంగార్డు సంపత్ వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకునారు. అపస్మారక స్థితిలో ఉన్న సురేశ్‌ను కానిస్టేబుల్ జైపాల్ భుజాన వేసుకుని సుమారు రెండు కిలోమీటర్ల మేర పొలాల గట్లపై నుంచి గ్రామంలోకి తీసుకొచ్చారు. వెంటనే జమ్మికుంట ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రాణాలను కాపాడగలిగారు. వెంటనే స్పందించి ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ జైపాల్, హోంగార్డు సంపత్‌ను సీపీ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు. కమిషనరేట్ కేంద్రంలోని కమిషనర్ కార్యాలయంలో గురువారం వారికి నగదు రివార్డు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు పాల్గొన్నారు.

ప్రత్యూష | అశోక్ | విశ్వసాయి | సదానందం | శ్రీనివాస్

డీఎల్, జేఎల్ ఫలితాల్లో జిల్లా వాసుల ప్రతిభ

తిమ్మాపూర్/శంకరపట్నం/మానకొండూర్ రూరల్, ఫిబ్రవరి 29: తిమ్మాపూర్ మండలం నల్గొండ గ్రామానికి చెందిన జినుక శ్రీనివాస్ ఇటీవల పీజీటీ (ఇంగ్లిష్) సాధించాడు. కాగా, గురువారం విడుదలైన గురుకుల జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపిక య్యాడు. అలాగే, శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి కొర్మి ప్రత్యూష గురుకుల డిగ్రీ లెక్చరర్, పాండ్రాల అశోక్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించారు. అలాగే, మానకొండూర్ మండలం గంగిపల్లికి చెందిన రంగు విశ్వసాయి డిగ్రీ లెక్చరర్, కుడికాల సదానందం జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు.

కరీంనగర్‌కు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాల రాక

నగరంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు

రాంనగర్, ఫిబ్రవరి 29: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఫమిలైజేషన్ ఎక్సర్‌సైజ్‌లో భాగంగా బీ-99 రెజిమెంట్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు బుధవారం కరీంనగర్ చేరుకున్నాయి. కరీంనగర్ కమిషనరేట్‌లో వీరి సేవలందించనున్నారు. కరీంనగర్‌కు విచ్చేసిన ఆర్ఏఎఫ్ బలగాలతో కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి పరిచయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వారు ఇక్కడ నిర్వహించాల్సిన విధుల గురించి పలు సూచనలు చేశారు. కమిషనరేట్ వ్యాప్తంగా పలు సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని, ఆయా ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహించేలా, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆయుధాల ప్రదర్శన, కళాశాలల్లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. కార్యక్రమంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ అడిషనల్ కమాండెంట్ బిస్వ రంజన్ సాహు, అడిషనల్ డీసీపీలు రాజు, ఏ లక్ష్మీనారాయణ, ఏసీపీలు శ్రీనివాస్, నరేందర్, విజయకుమార్, ఇన్‌స్పెక్టర్లు రవీంద్రరోషన్, లలితగోప్ నారాయణ్, సృజన్ రెడ్డి , సరిలాల్, వెంకటేశ్, శ్రీనివాస్, శేఖర్ బాబు, శ్రీధర్ రెడ్డి, సురేశ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు నగరంలోని కమాన్ నుంచి అశోక్ నగర్, నాకాచౌరస్తా, పాత శివాలయం, రాజీవ్‌చౌక్ మీదుగా టవర్ సర్కిల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

పాడుపు సంఘం కార్యవర్గం

తిమ్మాపూర్, ఫిబ్రవరి 29: మండలంలోని నుస్తులాపూర్ పురుషుల పాడుపు సంఘం 25వ వార్షిక మహాసభ గురువారం సంఘం అధ్యక్షుడు కొంటు రవీందర్ అధ్యక్షతన జరిగింది. సంఘ వార్షిక నివేదికను సభ్యుల ముందు ప్రవేశపెట్టారు. అనంతరం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొంటు రవీందర్, కార్యవర్గ సభ్యులుగా పెద్దపల్లి మహేశ్, సయ్యద్ షఫీయొద్దీన్, ముద్రకోల అశోక్ ఎన్నికయ్యారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

చిగురుమామిడి, ఫిబ్రవరి 29: వేసవిలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు చర్యలు చేపట్టాలని డీఎల్పీవో రాంబాబు ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

బస్టాండ్‌ను తనిఖీ చేసిన ఈడీ

తెలంగాణచౌక్, ఫిబ్రవరి 29: జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌ను ఈడీ వినోద్‌కుమార్ గురువారం తనిఖీ చేశారు. మహాలక్ష్మి పథకంతో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ బట్టి బస్సులు నడపాలని అధికారులను ఆదేశించారు. బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రయాణికులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ మేనేజర్ రజినీకృష్ణ, సూపర్‌వైజర్లు నారాయణ, మల్లార్‌రావు పాల్గొన్నారు.

మానేరులో గ్రాడ్యుయేషన్ డే

కొత్తపల్లి, ఫిబ్రవరి 29: పద్మనగర్‌లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాల ఆవరణలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులను పై తరగతికి ప్రమోట్ చేస్తూ కాన్వకేషన్ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లకు సత్కారం

చిగురుమామిడి, ఫిబ్రవరి 29: గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌లదే కీలక పాత్ర అని ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో 17 గ్రామాల మాజీ సర్పంచులకు గురువారం మండల పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ సర్పంచులను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాసం మధుసూదన్, తహసీల్దార్ ఇప్ప నరేందర్, మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ ఖాజా మొహినొద్దీన్, ఎంపీవో శ్రవణ్ కుమార్, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కస్టడీలో భూఆక్రమణదారులు

రాంనగర్, ఫిబ్రవరి 29: భూ ఆక్రమణ కేసులో నందెల్లి మహిపాల్‌ను ఈనెల 20న పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం విధితమే. అయితే, ఈ కేసుకు సంబంధించి విచారణ కోసం కొత్తపల్లి పోలీసులు గురువారం ఉదయం 10.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకున్నారు. నందెల్లి మహిపాల్ నుంచి సమాచారం సేకరించేందుకు పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, ఏకకాలంలో నాలుగు చోట్ల అతడితోపాటు సహచరులకు చెందిన జ్యోతినగర్, శర్మనగర్, ముకరంపు రలోని మూడు ఇండ్లు, ఒక ఆఫీసులో సోదాలు నిర్వహించారు. సుమారు 6 గంటలు శ్రమించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇట్టి కేసులో విచారణ ఇంకా కొనసాగుతున్నదని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

రాంనగర్, ఫిబ్రవరి 29: రేకుర్తిలో ఓ భూమికి సంబంధించి నకిలీ డాక్యుమెంట్లు చూపించి బాధితుడి నుంచి రూ. కోటి ముప్పై ఏడు లక్షలు వసూలు చేసిన కేసులో నిందితుడు సుధగోని కృష్ణాగౌడ్‌ను ఈనెల 9న అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం విధితమే. అయితే, ఈ కేసుకు సంబంధించి విచారణకు కొత్తపల్లి పోలీసులు గురువారం ఉదయం 10.30 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కోర్టు అనుమతితో కస్టడీలోకి తీసుకున్నారు. కాగా, నిందితుడిని విచారిస్తున్నామని కొత్తపల్లి పోలీసులు తెలిపారు.

విదేశీ విద్యపై అవగాహన

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 29: జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ కళాశాలలో ఎడ్యు టూ ఎక్సెల్, టీఎస్‌కేసీ సంయుక్త ఆధ్వర్యంలో విదేశాల్లో ఉన్నత విద్య అవకాశాలు, ఉపకార వేతనం, ప్రవేశ విధి విధానాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు రాకేశ్ కుమార్ గౌడ్, ప్రమోద్ మాట్లాడుతూ, ఐరోపా ఖండం, జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్ తదితర దేశాల్లోని ప్రసిద్ధ విశ్వ విద్యాలయాల్లో గల ఉన్నత విద్యా అవకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ, టీఎస్ కేసీ సమన్వయకర్త డాక్టర్ సీహెచ్ మారుతి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో జీఎస్టీ విధివిధానాలపై సీఏ మిరాజ్ అహ్మద్ ఖాన్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

చొప్పదండి, ఫిబ్రవరి 29: పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో కమిషనర్ న